210) శ్రీ

ప॥ ఇంతేకాని తెలిసితే నెవ్వరూ గర్తలు గారు। బంతినే వీని కెప్పుడు బ్రకృతి గారణము।

చ॥ యివిగో గుణాలు మూడే యింద్రియాల గూడుకొని। భువి బ్రాణులనెల్లాను పూచి పనులుగొనేవి।
కవిసి కర్మములై ఘనలోకాల దిప్పేవి। ఆవల బుట్టుగులకు నప్పటి దెచ్చేవి॥

********************************************************************************************************************



********************************************************************************************************************

చ॥ పంచభూతా లివియే పరగ జీవులకెల్లా। దించరాక యెప్పుడును దేహాలయ్యేవి।
అంచెల గంచములో బదార్థములై వుండినవి। తెంచరానిపాశములై తీపులబెట్టేవి॥

చ॥ మనసొక్కటే జంతులమర్మములు రేచేది। తనుభోగములలోన దనివిచ్చేది।
అనయము శ్రీవేంకటాధిప నీమహి మిది। నిను గొల్చినదాసుల నెరవేర్చేది॥